بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 03.02.2017 (Telugu)**

నేడు ప్రపంచములో ఇస్లాంను చాలా వరకు నిందిస్తున్నారు. స్వయముగా ముస్లిం దేశాలలో ముస్లింలే ముస్లింల రక్తంను చిందిస్తున్నారు. ముస్లింల ఆచరణలు ఇస్లాం బోధనలకు సంబంధము లేనంత దూరములో ఉన్నవి. ఇలాంటి పరిస్థితులలో అహ్మదీయులమైన మనము స్వచ్ఛమైన ఇస్లాం బోధనలను ప్రపంచమునకు పరిచయం చేయవలెను. అందుకు అల్లాహ్ తాలాతో అనుబంధమును ఏర్పర్చుకోవలెను.

## హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 03.02.2017 తేదీన - మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

నేటి నుండి బంగ్లాదేశ్ జల్సా ప్రారంభమవుచున్నది. ఈ సంవత్సరము జల్సా చివరి రోజు ప్రసంగించే ఆలోచన నాకు లేకుండెను. అందుకే వారు జుమా ప్రసంగములోనే జల్సాను గూర్చి ప్రస్తావించగలరని వేడుకొనిరి. అల్లాహ్ తాలా కృపానుసారం బంగ్లాదేశ్ జమాఅత్ సభ్యులు కూడ స్వచ్ఛమైన వారే. ఆ దేశములో కూడ అహ్మదీయులు ప్రాణ త్యాగాలు చేసినారు. 12 నుండి 13 మంది అహ్మదీయులు ప్రాణాలను త్యాగము చేసారు. కష్టాలను ఎదుర్కొన్నారు. నేటికి ఎదుర్కొంటున్నారు. అయినా కూడ అల్లాహ్ తాలా అనుగ్రహం వలన అహ్మదియ్యత్ అనగా స్వచ్ఛమైన ఇస్లాం పైన వారికి పూర్తి విశ్వాసం, నమ్మకం రెండూ పటిష్టముగానే ఉన్నాయి. అల్లాహ్‌తాలా వారి విశ్వాసమును, నమ్మకమును అనుక్షణం పెంచుతూ పటిష్టము చేయు గాకా!. అదే విధముగా సెరాలివన్‌లో కూడ నేటి నుండి జల్సా ప్రారంభమవుచున్నది. అక్కడి పరిస్థితులు అనుకూలముగా లేనందున, సెక్యూరిటి ఏర్పాటు సరిగా లేనందున వారికి కూడ ఆందోళన గలదు. వారు కూడ జల్సా సాలాన అన్ని విధాలుగా విజయవంతముగా నిర్వహించబడుటకు దుఆ చేయగలరని అభ్యర్థన తెల్పిరి. అల్లాహ్ తాలా వారి జల్సాను కూడ విజయవంతము చేయు గాకా!.

మనము ఎల్లప్పుడు గుర్తుంచుకోవలసిన విషయము ఏమిటనగా, ప్రపంచములో ఈ జల్సాలు ఏ దేశంలో నిర్వహించబడుచున్నను, అది బంగ్లాదేశ్‌లోనైనా, సెరాలివన్‌లో నైనా, లేకా ఆఫ్రికలోనైనా, మొత్తానికి ఏ లక్ష్యము కోసం మనము ఈ జల్సాలను నిర్వహించుకుంటున్నామో ఆ లక్ష్యమును అర్థం చేసుకొనుటకు, ఆ తరువాత సాధించుటకు ప్రయత్నించవలెను. ఆ లక్ష్యము ఏమిటి?. ఆ లక్ష్యమును గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనేక సమయాలలో జల్సానుద్దేశించి తెల్పిరి. జల్సా ప్రారంభోత్సవ సమావేశంలో బంగ్లాదేశ్ అహ్మదీయులు, సెరాలివన్ అహ్మదీయులు ఆయా ఉపదేశాలను ఆలకించవచ్చునని నేను విశ్వసిస్తున్నాను. ప్రపంచములోని అహ్మదీయులందరు ఆ లక్ష్మమును ఎల్లప్పుడు తమ ముందు ఉంచుకోగలరు. ఎందుకనగా ఇది కేవలం మూడు రోజుల లక్ష్యానికే పరిమితమైన అంశం కాదు. ఒక అహ్మదీయుడు జీవితాంతము గుర్తుంచుకోవలసిన లక్ష్యము. అందుకే ఈ లక్ష్మమును మనము ఎల్లప్పుడు మన ముందుంచుకోవలెను. భక్తి, నిష్టాపరత జనించడమే ఈ జల్సా లక్ష్యాలలో ఒక లక్ష్యమని హజ్రత్ మసీహ్ మౌవూద్ ఒక చోట తెల్పిరి. అందుకే ఇది తాత్కాలికమైన అంశంగా కాకుండా శాశ్వతమైన అంశంగా భావించాలి. అంతేగాకుండా జల్సాలో పాల్గొనడం వలన మీలో దైవభీతి యొక్క వాస్తవిక అవగాహన కూడ పెరుగవలెను. ఇది కూడ శాశ్వతమైన అంశం. అనగా కేవలం అనవసర భయాందోళనలను కల్గించడమే కాకుండా ప్రేమికుని అయిష్టతకు చెందిన భయం కూడ ఉండవలెను. అంతేగాకా జల్సాలో పాల్గొనడం వలన ఆధ్యాత్మిక ఎదుగుదలతో పాటు పరస్పరం హృదయాలలో మృదుత్వం కూడ ఎర్పడవలెను. దైవాభిమానాలను

పొందుటకు పరస్పరం అభిమానించుకొనుటలో కూడ వృద్ధి చెందాలి. పరస్పరం ఏర్పడు సోదర భావం ప్రపంచీకులు అసూయ చెందునట్లుగా ఉండవలెను. ఇలాంటి ఉదాహరణలే స్వచ్ఛమైన ఇస్లాం బోధనలను ప్రపంచము ముందు బహిర్గతమొనర్చును.

వారి(అ) ని విశ్వసించువారిలో వినయం, విధేయత అధికముగా కనబడాలని, పొగరు, గర్వం నామ మాత్రంగా కూడ ఉండకూడదనే విషయాలు కూడ తప్పనిసరిగా అలవర్చుకోవలసి యున్నదని కూడ వారు (అ) తెల్పిరి. నేడు ప్రపంచములో ఇస్లాంను చాలా వరకు నిందిస్తున్నారు. స్వయముగా ముస్లిం దేశాలలో ముస్లింలే ముస్లింల రక్తంను చిందిస్తున్నారు. ముస్లింల ఆచరణలు ఇస్లాం బోధనలకు సంబంధము లేనంత దూరములో ఉన్నవి. ఇలాంటి పరిస్థితులలో అహ్మదీయులమైన మనము స్వచ్ఛమైన ఇస్లాం బోధనలను ప్రపంచమునకు పరిచయం చేయవలెను. అందుకు అల్లాహ్ తాలాతో అనుబంధమును ఏర్పర్చుకోవలెను.

హుజూర్ అన్వర్ మరల ఇట్లు తెల్పిరిః ఈ రెండు మూడు రోజులలో ఏర్పడు వాతావరణంలో ఉంటూ తమ మేథస్సుకు పట్టిన త్రుప్పును, తమ హృదయపు త్రుప్పు వదిలించుకోవడం కోసం ఈ జల్సాలను నిర్వహించడం జరుగుతుంది. బంగ్లాదేశ్‌లో ఉన్న అహ్మదీయుల విశ్వాసం పటిష్టంగానే యున్నను నేను ముందు తెల్పినట్లు వారు తమ ప్రాణాలను కూడ త్యాగము చేసారు. అయినా కూడ ఈ ఇస్లాం యొక్క పునరుద్ధరణ కాలంలో మనము మన ఆచరణ, వ్యవహార ప్రామాణికములను కూడ ఉన్నత స్థాయికి చేర్చుటకు ప్రయత్నించాలని, క్రమం తప్పకుండా నమాజ్‌లు సల్పవలెనని, అతని ఆదేశాను సారం నడుచుకోవాలని, నమాజ్ వాస్తవికతను గ్రహిస్తూ నమాజ్ సల్పవలెనని అల్లాహ్ తాలా మనలో ప్రతి ఒక్కరి నుండి ఆశిస్తున్నాడు. ఈ అంశంను గూర్చి నేను గత జుమా ప్రసంగములోనే విపులికరించి తెల్పినాను. దేవుని దాసుల హక్కులను తమ శక్తి సామర్థ్యములను అనుగుణముగా నెరవేర్చుటకు ప్రయత్నించాలి. జల్సా ప్రాథమిక లక్ష్యాలలో ఒక లక్ష్యము దైవభీతి, నిష్టాపరతను జనింపజేయడమే అని నేను ముందుగానే తెల్పినాను. నిష్టాపరతను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇలా వివరించిరి.

నిష్టాపరత అనగా అతి సూక్ష్మ చెడు మార్గాల నుండి తమను తాము రక్షించుకోవడం. గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటనగా, ఒక వ్యక్తి నేను ఎవరి ధనమును ఎత్తుకెల్లలేదు, ఎవరిని దోచుకోలేదు, వేటిని ఆక్రమించుకోలేదు, ఎవరి హక్కులను హరించలేదు, దోపిడి చేయలేదు, దొంగతనం చేయలేదు, చెడు చూపు చూడలేదు, వ్యభిచారం చేయలేదు కావున నేను పుణ్యాత్ముడను అని ప్రకటించుకున్నంతనే అతడు పుణ్యాత్ముడు కాలేడు. దివ్యజ్ఞానం గలవారు ఇలాంటి పుణ్యాత్ములను చూసి నవ్వుకొందురు. ఇది పుణ్యకార్యం అనబడదు. ఇది కేవలం హస్యం మాత్రమే. ఎందుకనగా ఒకవేళ వారు దొంగతనం, దోపిడి, వ్యభిచారం వంటి తప్పులకు పాల్పడినచో వారు శిక్షించబడుదురు. అందుకే దివ్యజ్ఞానం గలవారి దృష్టిలో ఇలాంటి పుణ్యాకార్యములకు ఎలాంటి ప్రాధాన్యత ఉండదు. వాస్తవానికి మానవసేవ చేయడం, దైవ మార్గంలో పూర్తిగా విధేయతను, స్వచ్ఛతను ప్రదర్శించడం, అతని మార్గములో ప్రాణాలను కూడ త్యాగం చేయుటకు సిద్ధముగా ఉండడం అసలైన సత్కార్యము. అందువలనే అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా తెల్పినాడు. " ఇన్నల్లాహ్ మ అల్లజీన అత్తకౌ వల్లజీన మొహసినీన్".

అనగా చెడుల నుండి తమను తాము రక్షించుకొంటూ, సత్కార్యములు చేయువారి వెంటనే అల్లాహ్ తాలా యుండును.

దుఆ యొక్క వాస్తవికతను తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లు తెల్పిరి:

దుఆ యొక్క విశిష్టత ఏమిటనగా, అది మట్టిని కూడ బంగారంగా మార్చుతుంది. ఒక పిడికెడు మట్టిని తీసుకొని దుఆ చేసినచో అది బంగారంగా మారిపోవును. దుఆలో ఇంతటి ప్రభావం ఉండును. అది అంతర్గత మలినాలను శుద్ధి చేయుటకు నీటి వలే పని చేయును. కాని ఎలాంటి దుఆ?. ఆత్మను కరిగించునటు వంటి దుఆ. మనస్ఫూర్తిగా వెలువడునట్టి దుఆ. అలాంటి దుఆ వలనే ఆత్మ కరుగుతుంది. నీరులా ప్రవహిస్తూ దైవ ఆస్థానంలోకి

చేరుతుంది. ఆ తదుపరి దైవ సన్నిదికి చేరి, దేవుని ఎదుట నిలుస్తుంది. రుకూ కూడ చేస్తుంది, సజ్దా చేస్తుంది, అట్టి దుఆకు ప్రతి రూపము ఇస్లాం నేర్పిన నమాజ్. నమాజ్ వాస్తవికతను తెలుసుకొనుటకు ప్రయత్నించినచో ఫలితముగా దేవుడే వారికి దర్శనమిచ్చును. మేము చాలా నమాజ్‌లు చేసినాము, అయినా కూడ దేవుడు మాకు దర్శనమివ్వలేదని చాలా మంది తమ ఆవేదనను తెల్పుతుంటారు. అలాంటి దీనస్థితిని తెచ్చుకోవలసిన అవసరం ఎందుకు వచ్చినది?. వాస్తవానికి శారీరక నమాజ్ ఆత్మపరమైన నమాజ్‌గా మార్పు చెందాలి. ఎందుకనగా శారీరక ప్రభావం ఆత్మపైనా, ఆత్మ ప్రభావం శారీరంపైన పడునట్లు దేవుడు మానవున్ని సృష్టించినాడు. అందుకే ఇస్లాం ధర్మము ఆ స్థితిని ఒక సాధారణ నమాజ్‌గానే చిత్రీకరించినది. కావున శరీరంతో పాటు ఆత్మ కూడ స్వయముగా నిలబడి, రుకూ చేస్తూ, సజ్దా చేస్తూ ప్రయోజనం పొందుటకు ప్రయత్నించనంత వరకు కేవలం నామ మాత్రముగానే నిలబడి, రుకూ చేస్తూ, సజ్దా చేసినచో అట్టి నమాజ్ ద్వారా ఎలాంటి ప్రయోజనం చేకూరదు. ఈ విధముగా ప్రయోజనం పొందు మార్గం కూడ దివ్యజ్ఞానంపై ఆధారపడి యున్నది. ఆ దివ్యజ్ఞానం దైవానుగ్రహంపై ఆధారపడి యున్నది. అందుకే వారు(అ) ఒక చోట ఆ అనుగ్రహంను గూర్చి ఇట్లు తెల్పిరి:

ఈ అనుగ్రహం కూడ దైవానుగ్రహం వలనే లభిస్తుంది. అందుకే అతని అనుగ్రహం పొందుటకు అతని ఆస్థానంలోనే మోకరిల్లవలెను, అతనినే ఆర్జించవలెను. అల్లాహ్ తాలా నుండి దివ్యజ్ఞానం లభించినప్పుడే నమాజ్‌లను పూర్తి నిబంధనలతో సల్పగలము. అందుకోసం ప్రయత్నించాలి, అభ్యాసం చేయాలి, క్రమం తప్పకుండా సాధనం చేయాలి. ఆ విధముగా అభ్యాసం చేసినప్పుడే మానవ జన్మ లక్ష్యం నెరవేరుతుంది.

మరల వారు (అ) ఇట్లు తెల్పిరి:

వాస్తవమేమనగా, అన్నింటికన్న కష్టమైనది, అతి సున్నితమైనది దేవుని దాసుల హక్కులను నెరవేర్చడం. ప్రజలు మస్జిద్‌లకు వచ్చెదరు, నమాజ్‌లు సల్పెదరు, చందాలు చెల్లించెదరు, కొన్ని సందర్భాలలో ప్రాణ త్యాగాలు కూడ చేయుదురు, కాని అప్పుడప్పుడు ప్రజల హక్కులను నెరవేర్చుట మాత్రము కష్టతరమగును. అందుకే ఈ స్థాయిలో ఎంతో చాకచక్యమును ప్రదర్శిస్తూ అడుగులుముందుకు వేయవలెను. శత్రువు పట్ల హద్దు మీరిన శత్రుత్వంను కూడ ప్రదర్శించకూడదు. ఇదే నా అభిమతం. కొందరు సాధ్యమైనంత వరకు తమ శత్రువులను నాశనం చేయుటకు, నామ రూపాలు లేకుండా చేయుటకు ప్రయత్నించెదరు. ఆ ఆలోచనలలో నిమగ్నమై వారు ఎంతగా దిగజారి పోవుదురనగా, ఏది ధర్మ సమ్మతం, ఏది అధర్మ సమ్మతం అని ఆలోచించకుండా తమ శత్రువులను అప్రతిష్ట పాలు చేయుటకై అసత్య కథనాలను, నిందలను అంటగడుచూ, మోసం చేస్తూ, అతనిని గూర్చి చెడు ప్రచారం చేస్తూ, ఇతరులను అతనికి వ్యతిరేకముగా రెచ్చగొట్టు తుంటారు. ఒక చిన్న శత్రుత్వం వలన ఎన్ని చెడులు, ఎన్ని దురాగతాలు బహిర్గతమవుచున్నవో చూడండి. ఈ చెడులు మరల చెడును జనించును. ఈ విధముగా ఒకదాని తరువాత మరొక చేడు ప్రభలుతూనే ఉండును. ఒక చెడు మరొక చెడుకు జన్మనిచ్చును. అలా అవి చెడులను జనించుకుంటూ వెళ్ళినచో పరిస్థితి ఎంతగా దిగ జారునో ఒక్కసారి ఆలోచించుము. అందుకే నేను మీకు తెల్పునది ఏమనగా, మీరు ఎవరిని కూడ వ్యక్తి గత శత్రువుగా భావించకూడదు. ఇలాంటి ఈర్షల నుండి పూర్తిగా దూరముండుము. ఒకవేళ దేవుడు నీ వెన్నంటి యున్నచో, నీవు దేవుని వాడవైనచో నీ శత్రువులను కూడ దేవుడు నీ సేవకులుగా మార్చును. కాని నీవు దేవునితో అనుబంధమును తెంచుకున్నావు. అతనితో ఏ బంధము, ఏ స్నేహం నీకు లేదు. అతని ఆకాంక్షకు భిన్నముగా నీ నడవడిక గలదు. అతని ప్రీతికి భిన్నముగా మీ ప్రవర్తనలు గలవు. అలాంటప్పుడు దేవుని కన్న పెద్ద శత్రువు మీకు ఎవరు ఉందురు?. మానవుని శత్రుత్వం నుండి నీవు రక్షించుకొందువు. కాని దేవుడే శత్రువైనచో ప్రపంచ ప్రజలందరు నీకు మిత్రులైనను వారు మీకు ఎలాంటి ప్రయోజనం చేకూర్చలేరు. అందుకే మీ నడవడిక ప్రవక్తల నడవడికకు అనుగుణముగా ఉండాలి. ఇతరులతో నీకు ఎలాంటి స్వీయ శత్రుత్వం ఉండకూడదని దేవుడు కోరుకుంటున్నాడు. నీకు శత్రువులేవరు ఉండకూడదు. మానవునికి వ్యతగత కక్షలు లేనప్పుడే గౌరవం, ఖ్యాతి

లభించును. హాc అల్లాహ్ మరియు అతని ప్రవక్తల గౌరవంను కాపాడు అంశం వేరుగా భావించవలెను. అల్లాహ్ మరియు అతని ప్రవక్తల గౌరవం ను గూర్చిన ప్రశ్న తలెత్తినచో అక్కడ శత్రుత్వం జనించవచ్చును. అనగా అల్లాహ్ మరియు అతని ప్రవక్తను గౌరవించని వ్యక్తి వారి శత్రువుగా భావించబడును. దీనిని శత్రుత్వంగా భావించడం అనగా వారిపై నిందలు వేయడం, అనవసరముగా వారిని ఇబ్బందులకు గురి చేయడం కాదు. కేవలం అలాంటి వారి నుండి దూరముగా ఉండాలి. వారి వ్యవహారమును దేవునికే అప్పగించుము. సాధ్యమైనచో అతని సంస్కరణ కోసం దుఆ చేయుము. సాధ్యమైనచో నీ శత్రువు మారడం కోసం దుఆ చేయుము. నీ వైపు నుండి ఎలాంటి చర్యలు అతనిపై చేపట్టరాదు. అనగా వారితో క్రొత్త తగాదాలకు దారులు వేయకుము.

మరల ఇట్లనిరి: ఈ విషయాలన్ని మన మనోవాంచలను పరిశుద్ధము చేయుటకు దోహదపడును. ఒక కథనము ఇట్లు గలదు. హజ్రత్ అలి (ర) శత్రువుతో పోరుడుచున్నాడు, వారు (ర) కేవలం దేవుని కోసం పోరాడుచున్నారు, చివరికి హజ్రత్ అలి (ర) ఆ శత్రువును క్రింద పడవేసి అతని చాతిపై కూర్చున్నాడు. ఇంతలోనే ఆ శత్రువు హజ్రత్ అలి (ర) పై ఉమ్మివేసెను. అందుకు హజ్రత్ అలి (ర) వెంటనే ఆ శత్రువు చాతి నుండి లేచి, అతనిని విడిచిపెట్టెను. అందుకు కారణం తెలుసుకోగా, వారు (ర) ఇట్లు సమాధానం ఇచ్చిరి. ఇప్పటి వరకు నేను కేవలం అల్లాహ్ తాలా కోసం మాత్రమే పోరాడుచుంటిని. కాని నీవు నాపై ఉమ్మివేయడంతో, ఆ పోరాటంలో నా శత్రుత్వం కూడ కలసిపోయేను. నేను నా శత్రుత్వం వలన నిన్ను హతమార్చాలని కోరుకోవడం లేదు. దీనితో తెలియునది ఏమనగా, వారు (ర) తమ శత్రువును శత్రువుగా భావించేవారు కాదు. ఇలాంటి స్వాభావంను, అలవాట్లను మీలో కూడ అలవర్చుకొనుము. ఒకవేళ మనోవాంచలు, తుచ్ఛ కోరికల కోసం ఇతరులను దు:ఖించడం ప్రారంభించినచో, శత్రుత్వం పెంచుకున్నచో ఈ విషయాలను మించి అల్లాహ్ తాలా కోపంను కొనితెచ్చుకొను మార్గాలు మరొకటి ఉ ండునా?.

అందుకే తమ స్వార్థం వలన ఇతరులను బాధ పెట్టకూడదు. కేవలం అల్లాహ్ తాలా, అతని ప్రవక్త శత్రువులను మాత్రమే శత్రువుగా పరిగణించుము. అక్కడి నుండి వెళ్ళిపొమ్ము, వారి మార్పు కోసం దుఆ చేయుము. వారి దాడులకు ధర్మ బద్ధమైనా సమాధానములు ఇవ్వుము. అంతేగాని వారి ప్రతి మాటకు తప్పులు అన్వేషించకుము. తప్పుడు మార్గాల ద్వారా శత్రుత్వంను పెంచుకోవడం కూడ తప్పిదమే అనబడును.

అల్లాహ్ తాలా మనకు నిష్టాపరత యొక్క వాస్తవికతను గ్రహించు శక్తిని ప్రసాధించు గాకా!. అతని అనుగ్రహమును పొందుటకు అనుగుణముగా మన నమాజ్‌లు, మన ప్రార్ధనలు ఉండు గాకా!. అల్లాహ్ తాలా మనకు అతని దాసుల హక్కులను నెరవేర్చు శక్తిని ప్రసాధించు గాకా!. మన ప్రతి పని అది ప్రపంచ పరమైనదే అయినను వాటి ద్వారా కూడ అల్లాహ్ ప్రీతిని ఆశించునట్లు గానే ఉండును గాకా!. అల్లాహ్ తాలా ప్రీతియే మన ప్రథమాంశం కావలెను. అల్లాహ్ తాలా ఇందుకు మనందరికి భాగ్యమును కల్గించు గాకా!. (ఆమీన్).

☆ ☆ ☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Hafiz Syed Rasool Niyaz, Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

........................................................................

........................................................................

........................................................................